# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 23 | మే | 2025 | పేజీలు: 3


## ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా



నాగిరెడ్డిపేట్,మే22(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో రామాయలం దగ్గర ప్రధాన రహదారిపై ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. గురువారం సాయంత్రం మాల్తుమ్మెద సహకార సంఘ పరిధిలో నాగిరెడ్డిపేట్ కొనుగోలు కేంద్రం నుంచి వరి ధాన్యాన్ని నింపుకొని బిచ్కుంద మండలానికి వెళుతుండగా రామాయలం దగ్గర మూలమలుపు వద్ద ప్రధాన రహదారిపై లారీ అదుపు తప్పి బోల్తా కొట్టింది..ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ జాఫర్ కు గాయాలయ్యాయి. దింతో స్థానికులు ప్రథమ చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

### ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలకు పాల్పడితే

# కఠిన చర్యలు

### ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**నాగిరెడ్డిపేట్,మే22(ప్రజాజ్యోతి):** నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లలో అధికారులు,కమిటీ సభ్యులు,నాయకులు ఎవరైనా అక్రమాలకు పాల్పిడితే కఠిన చర్యలు తప్పవని ఏల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని,అర్హులైన ప్రతి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,నాడైనా నేడైనా ఏనాడైనా పేదోడి సొంతింటి కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేదవాడి సొంతింటి కల ఊహగానే మిగల కుండా అర్హులైన ప్రతీ కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని బాధ్యతగా భావించిన సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు.నాగిరెడ్డిపేట్ మండలంలో 389 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాని,90 మంది లబ్ధిదారులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా అతి త్వరలో మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని



అన్నారు.అర్హులైన ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని,నా ఊపిరున్నంతా వరకు ప్రతి పేదోడి అభివృద్ధికి కృషి చేస్తానని,ఇందిరమ్మ ఇండ్లలో అధికారులు గాని,కమిటీ సభ్యులు,నాయకులు ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పిడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ విధివిధానాలను అనుసరించి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయితీ అధికారి సురేందర్,తహాశీల్ధార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ ప్రభాకర్ చారీ,ఏల్లారెడ్డి మార్కెట్ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,నాయకులు విఠల్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,నర్సింహా రెడ్డి,ఇమాం,సుధాకర్,సురేందర్ గౌడ్,శ్రీరామ్ గౌడ్,ఏల్లారెడ్డి నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,ఆయా గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



### భూ భారతి సర్వే పనులను

# వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 22.** గురువారం లింగం పేట్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి సర్వే డెస్క్ పనులను ఆయన సబ్ కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ కింద మండలంలోని 25 గ్రామాల్లో రైతు సదస్సులు నిర్వహించడం జరిగిందని , అట్టి సదస్సులలో పలు సమస్యలకు సంబంధించి 4225 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో 4100 దరఖాస్తులను పరిశీలించి, సర్వే చేయడం జరిగాయని తెలిపారు. డెస్క్ వర్క్ ను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి



### జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర ఐపీఎస్

### పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి

### నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి

### జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఐపిఎస్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 22. ఏఎస్సై నుండి ఎస్సైలుగా పదోన్నతి పొందిన (11) పోలీసులను అభినందించి పదోన్నతి చిహ్నాన్ని అలంకరించిన ఎస్పీ. పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి ఈరోజు పదోన్నతి పొందుతున్న రామారెడ్డి పోలీస్టేషన్ ఏఎస్సై యన్. లచ్చీరామ్, ఎల్లారెడ్డి పోలీస్టేషన్ ఏఎస్సై, ఎండి,సిద్దికె, భిక్నూర్ పోలీస్టేషన్ ఏఎస్సై, ఏ. మల్లారెడ్డి, పెద్దకొడపగల్ పోలీస్టేషన్ ఏఎస్సై, రాములు, మాచారెడ్డి పోలీస్టేషన్ ఏఎస్సై, బి. నార్సింలు, గాంధారి పోలీస్టేషన్ ఏఎస్సై, పి. గణేష్, పిట్లం పోలీస్టేషన్ ఏఎస్సై, యల్. లింబద్రి , నాగిరెడ్డిపేట్ పోలీస్టేషన్ ఏఎస్సై, ఉమేష్, దోమకొండ పోలీస్టేషన్ ఏఎస్సై, సుబ్రమణ్య చారి, తాడ్వాయి పోలీస్టేషన్ ఏఎస్సై, సంజీవ్, హన్మగౌడ్ (ఇంటలిజెన్స్ లో ప్రస్తుతం) లు ఎస్సైలుగా, పదోన్నతి పొందిన పోలీసులు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....! పోలీసుశాఖలో పదోన్నత్తులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో డిఎస్పీలు మదన్లాల్, యాకుబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, రిజర్వు ఇన్స్ పెక్టర్లు సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## వర్షంకి తడిచిన వడ్లను కొనుగోలు చేయాలి

### రోడ్డు పై బైటయించిన రైతులు

ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు ఆర్ సి ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా సెంటర్ డిగ్రీ కాలేజ్ లో %ఎ%ఆర్మూర్ లోని వడ్లు గత రెండు రోజుల నుంచి భారీ వర్షానికి తడిచి తూకం వేసిన బస్తాలు తడిసిపోయినాయి ముల్కల్ పెద్ద ఎత్తున రావడం జరిగింది 25 రోజులు గడుస్తున్నా ఇంకా తూకాలు కాలేదని రైతులు వాపోయారు మరొకసారి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు నూతల శ్రీనివాస్ రెడ్డి వచ్చి జిల్లా డీఎస్ఓ తో మాట్లాడడం జరిగింది రైతులు తో రాస్తారోకో చేయడం జరిగింది మెప్మా పీడీ గారు ఇప్పటికీ ఈ కొనుగోలు సెంటర్లకు వడ్లు తడుస్తున్న ఒక్కరోజు కూడా వచ్చి పరిశీలించకపోవడం రైతుల గురించి పట్టించుకోకపోవడం శోషనీయమని అన్నారు ప్రస్తారోకోలో ఏసిపి గారు వచ్చి మరియు ఆర్డిఓ రాజా గౌడ్ తో మాట్లాడించడం జరిగింది రెండో రోజుల్లో తూకాలు వేసి ఎలాంటి తరుగు లేకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది తూకాలు వేసిన తడిచిన.బస్తాల్ని కూడా వెంటనే లారీలు తెప్పిచ్చి రైస్ మిల్లర్స్ పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి ఏసిపి మరియు ఆర్డీవో తో మాట్లాడి రెండు రోజుల్లో తూకాలు వెంటనే వేసి రెండు రోజుల్లో తూకాలు అయిపోవాలని రైస్ మిల్లర్ పంపించాలని ఎలాంటి తరుగు లేకుండా చూడాలని వారికి చెప్పడం జరిగింది దానికి వారు హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క రాస్తా రోకో.కార్యక్రమంలో రైతులు కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డితో పాటు రైతులు పాల్గొన్నారు



## కాలేడి గ్రామంలో నూతన బస్సు స్టేషన్ నిర్మాణం

ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు ఆర్ సి ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారి, ఆదేశాల మేరకు కల్లెడి గ్రామంలో, నూతనంగా నిర్మిస్తున్న బస్సు స్టాండ్ కొరకు ముగ్గు పోయడం జరియింది, ఇట్టి కార్యక్రమం లో భాగంగ్గా డీసీసీ సెక్రటరీ దేగా పోశెట్టి గారు, గ్రామ శాఖ అధ్యక్షులు నిలగిరి శ్రీనివాస్ గారు , ఉప అధ్యక్షులు నర్సిరెడ్డి గారు , సెక్రెటరీ అభిబ్ గారు , విలేజ్ కమిటీ నెంబర్, కల్లేడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల పోశెట్టి, బర్నబాస్, శ్రీ రామ్ కృష్ణ, జంగిట్టి శ్రీనివాస్, యవన్, ఐలి గంగారం, నిలరిగి భాస్కర్, ఉమ్మడి వెంకటేష్, కొండ్రా బొర్రన్న, యూత్ కాంగ్రెస్ సభ్యులు, ఆర్మూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ,, మాక్లూర్ యాత్ కాంగ్రెస్ సెక్రటరీ కొండ్రా శివ కృష్ణ, ఆలూర్ మండల్ యాత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిరికొండ మహేష్, తరితరులు పాల్గొనడం జరిగింది

# బుల్డోజర్ డ్రైవర్ పోస్టుల భర్తీ

**సరికొత్త విధ్వంస పాలనకు నాంది**

**యూపీ సర్కారును తలదన్నేలా రేవంత్ బుల్డోజర్ పాలన**

**మోడీకి ఈడీ, రేవంత్ కు జేసీబీ, ఏసీబీ జనాలను ఏడిపించే వెపన్స్**

**తిట్టడాలు,కొట్టడాలు, ఉన్నవి కూలగొట్టడాలు తప్ప కొత్త కట్టడాలు లేని రేవంత్ పాలన**

**విశ్వనగరంలో 'హైడ్రా' ముఠా కలెక్షన్ల వేట**

**కూల్చివేతలు, కాల్చివేతలు, పేల్చివేతలతో ప్రజల విలవిల**

**హైడ్రా' బ్లాక్ మెయిలింగ్ తో కాంగ్రెస్ నేతలకు కాసుల గలగల**

**కాంగ్రెస్ 'చేతి 'లో తెలంగాణ విధ్వంసం**

**ఎక్కడ చూసినా ల్యాండ్, శాండ్, మైన్, వైన్ మాఫియాల ఆకృత్యాలే**

**సర్కార్ చేసిన గాయం, సంక్షోభంలో వ్యవసాయం**

**పంటలు కొనే దిక్కు లేదు,**

**కళ్యాణ లక్ష్మి చెక్కు లేదు**

**రియల్ ఎస్టేట్ డమాల్ , ఆదాయాలు గోల్ మాల్**

**అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆక్రందనల పాలు**

**ఇందిరమ్మ రాజ్యమంటేనే అవినీతి కత, అరాచకాలు, అబద్ధాలమోత**

**ఒక వైపు అందాలపోటీలు, మరో వైపు హైడ్రా పేరుతో లూటీలు**

**కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ సుభిక్షం**

**రేవంత్ పాలనలో రాష్ట్రమంతా దుర్భిక్షం**

**రాహుల్.. ఇకనైనా రేవంత్ మోసపు పాలనపై నోరు విప్పు**

**ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు తెలంగాణ ప్రజలకు సారీ చెప్పు**

**లేకుంటే రగులుతున్న తెలంగాణలో కాంగ్రెస్ మాడిమసిగాక తప్పదు**

**బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు ఆర్ సి హైడ్రా డిపార్ట్మెంట్లో బుల్డోజర్ డ్రైవర్ పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ సరికొత్త విధ్వంస పాలనకు నాంది అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. 200 బుల్డోజర్ డ్రైవర్ పోస్టుల భర్తీకి పదివేల దరఖాస్తులు వచ్చాయని ఆయన గుర్తు చేస్తూ అభివృద్ధి కోసం కాకుండా వినాశం కోసం ఉద్యోగ నియామకాలు చేపట్టడం వింతగా ఉందని వ్యాఖ్యానించారు. యూపీలో యోగి సర్కారును తలదన్నేలా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బుల్డోజర్ పాలన సాగుతోందని ఆయన గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. బుల్డోజర్ న్యాయం ప్రజాస్వామ్యానికి గాయమని, పౌరుల ఆస్తులను ధ్వంసం చేస్తామని బెదిరించడం ద్వారా వారి గొంతులను అణచివేయలేమని, చట్ట పాలన ప్రకారం "బుల్డోజర్ న్యాయం" ఆమోదయోగ్యం కాదని సుప్రీంకోర్టు విస్పష్టమైన తీర్పు ఇచ్చిన తరువాత కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుల్డోజర్లనే నమ్ముకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. ప్రజాస్వామిక విలువలను, రూల్ ఆఫ్ లా ను, రాజ్యాంగాన్ని, పౌర హక్కులను లెక్క చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ సంస్కృతికి సమాధి చేస్తూ అందాలను ఆరబోయడం పాపులర్ సంస్కృతిగా చిత్రీకరిస్తూ తెలంగాణ ఆత్మగౌరవ భాషను, యాసను గోసపెడుతూ డిల్లీ కాంగ్రెస్ పెద్దల దోపిడీ భాషను పరిచయం చేసిన రేవంత్ రెడ్డి చివరకు సాధారణ ప్రజల జీవితాల్లోకి బుల్డోజర్ న్యాయాన్ని తేవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నిస్తే వారిని బుల్డోజర్ పాలన పేరుతో అక్రమ కేసుల్లో ఇరికించి జైలుపాలు చేయటం సర్వ సాధారణమైంది. వారు పేదలా, మేధావులా, చరిత్రకారులా, జర్నలిస్టులా, వైద్యులా అన్నది కాంగ్రెస్ కు పట్టదు. తనకు ఎవరు నచ్చరో, కాంగ్రెస్ పాలనను ఎవరైతే వ్యతిరేకిస్తారో వారిపై అక్రమ కేసులు పెట్టడం వారి ఇండ్లను బుల్డోజర్లతో కూల్చడం తెలంగాణ రాష్ట్రంలో నిత్యకృత్యమైంది అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. మోడీకి ఈడీ, రేవంత్ కు జేసీబీ, ఏసీబీ జనాలను ఏడిపించే వెపన్స్ గా మారాయన్నారు. పొద్దున లేస్తే బూతులు తిట్టడాలు, అక్రమ కేసులు పెట్టి కొట్టడాలు, ఉన్న అద్భుతమైన నిర్మాణాలు కూలగొట్టడాలు తప్ప కొత్త కట్టడాలు లేని రేవంత్ పాలన దేనికి సంకేతమని ఆయన నిలదీశారు. డిల్లీ కాంగ్రెస్ పెద్దలకు డబ్బు మూటలు మోయడమే పనిగా పెట్టుకొని మన హైదరాబాద్ విశ్వనగరంలో 'హైడ్రా' ముఠా కలెక్షన్ల వేట సాగిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో నిత్యకృత్యమైన కూల్చివేతలు, కాల్చివేతలు, పేల్చివేతలతో ప్రజల విలవిలలాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'హైడ్రా' బ్లాక్ మెయిలింగ్ తో కాంగ్రెస్ నేతలకు కాసుల గలగల అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ 'చేతి 'లో తెలంగాణ విధ్వంసం కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ల్యాండ్, శాండ్, మైన్, వైన్ మాఫియాల ఆకృత్యాలే దర్శనమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుబంధు ఇవ్వకుండా, రుణమాఫీ చేయకుండా సర్కార్ చేసిన గాయంతో వ్యవసాయం సంక్షోభంలో పడిందన్నారు. పంటలు కొనే దిక్కు లేదు, పెండ్లిండ్లు చేసుకున్న పేదింటి ఆడపిల్లల కు తులం బంగారం, కళ్యాణ లక్ష్మి చెక్కు లేదు. రియల్ ఎస్టేట్ డమాల్ అయింది. రియల్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆదాయాలు గోల్ మాల్ అయి ప్రభుత్వ పెద్దలను ఎవరూ నమ్మకపోగా చెప్పులెత్తుకెళ్లే దొంగల్లా చూస్తున్నారు. ఉద్యోగులను శత్రువుల్లా చూస్తున్నారు. కాంగ్రెస్ అరాచక పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆక్రందనల పాలయ్యారని జీవన్ రెడ్డి దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యమంటేనే అవినీతి కత, అరాచకాలు, అబద్దాలమోత అని ఆయన అభివర్ణించారు. ఒక వైపు అందాలపోటీలు, మరో వైపు హైడ్రా పేరుతో లూటీలు తప్ప ఏమీ లేదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లితే రేవంత్ పాలనలో రాష్ట్రమంతా దుర్భిక్షంగా మారిందని ఆయన ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ.. ఇకనైనా రేవంత్ మోసపు పాలనపై నోరు విప్పు. ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు తెలంగాణ ప్రజలకు సారీ చెప్పు అని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రేవంత్ రెడ్డి పాలనపై రగులుతున్న తెలంగాణలో కాంగ్రెస్ మాడిమసిగాక తప్పదని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## మున్సిపల్ ఉద్యోగికి ఆర్థిక సహాయం

**ఆర్మూర్, మే 22 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయ ఉద్యోగి మామిడిపల్లి కి చెందిన నరేష్,అనారోగ్యం తో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి కుటుంబాన్ని పరమర్శించి గురువారం రోజు తమ వంతు సాయంగా ఆర్మూర్ తాజామాజీ కౌన్సిలర్లు ఆకుల రాము,ఇట్టెడ్డి నర్సారెడ్డి, శాల ప్రసాద్,లిక్కి శంకర్,లింబాద్రి గౌడ్, 30000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.అనంతరంఇట్టెడ్డి నర్సారెడ్డి,మాట్లాడుతూ ఆపదలో ఉన్న శేఖర్, కి ఎవరికి తోచినంత వారు సహాయం చేయాలని మంచిఆరోగ్యంతోతిరిగిరావాలని ఈ సందర్భంగా తెలిపారు.





## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 22** బిబిపేట్ మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించారు. గురువారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఉదయం సింధూర పూజలు హెూమము జరిపించారు అనంతరం తీర్థ ప్రసాదములు పెట్టడం జరిగింది మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరిపించారు. ఇట్టి కార్యక్రమంలో హనుమాన్ భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## వాటర్ ట్యాంక్ ఎక్కి ఆందోళనకు దిగిన దంపతులు

**రామారెడ్డి మే 22 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పెద్దమ్మ దుబ్బ వాటర్ ట్యాంక్ పై దంపతులిద్దరూ ట్యాంక్ పై ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే తల్లిదండ్రులు తమకు తెలియకుండా 15 గుంటల భూమిని అమ్ముకున్నారని ఆరోపిస్తూ కుమారుడు, కోడలు నీళ్ల ట్యాంక్ ఎక్కి ఆందోళనకు దిగడం జరిగింది. రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన లక్కాకుల అరుణ, శంకర్ లు వీరు దంపతులు. శంకర్ యొక్క తల్లిదండ్రుల పేరు మిద ఉన్న 15 గుంటల భూమిని విక్రయించరాని.తమ తల్లిదండ్రులు అమ్మిన భూమి విషయం తమకు తెలియదని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కొడుకు శంకర్, కోడలు అరుణలు నీళ్ల ట్యాంక్ ఎక్కి ఆందోళనకు దిగారు. సుమారు గంటపాటు ట్యాంక్ పై ఉండి నిరసన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ప్రొబేషనరీ ఎస్సై నవీన్ చంద్ మాట్లాడుతూ మీకు పోలీస్ ల ద్వారా ఇతర రకాలుగా న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించిన దంపతులు పోలీసులు ఈ విషయంలో కల్పించుకోవడంతో శంకర్, అరుణాలను వాటర్ ట్యాంక్ పై నుండి క్రిందికి దింపడం జరిగింది. ఈ విషయంలో పోలీసులు కల్పించుకోవడం సంతోషదగ్గ విషయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# కన్నడ సాహిత్య కలికితురాయి బాను ముస్తాక్

### జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్

**రామారెడ్డి మే 22 (ప్రజా జ్యోతి)** కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖ రచయిత్రి పాత్రికేయురాలు, మహిళా హక్కుల కార్యకర్త, ప్రసిద్ధ న్యాయవాది బాను ముస్తాక్ 2025 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ బుకర్ బహుమతిని సాధించి కన్నడ సాహిత్య చరిత్రలో సరికొత్త చరిత్రను సృష్టించడం నిజంగా హర్షణీయం. దక్షిణ భారతదేశ మహిళల సమస్యలు, పోరాటాలకు సంబంధించి బాను ముస్తాక్ రచించిన చిన్న కథలకి సంబంధించి 'హసీనా అండ్ అదర్ స్టోరీస్' సంకలనానికి అనువాదకురాలు దీపా భస్తీ అనువదించిన 'హార్ట్ లాంప్' అంతర్జాతీయ బుకర్ బహుమతిని సాధించి తద్వారా బుకర్ బహుమతుల్లోనే సరికొత్త చరిత్రను సృష్టించింది అని చెప్పవచ్చు. ఈ రకంగా ఒక చిన్న కథా సంకలనం ద్వారా ఈ అంతర్జాతీయ స్థాయి బుకర్ బహుమతిని సాధించిన తొలి కన్నడ కథల సంకలనంగా 'హార్ట్ లాంప్' నిలవడం విశేష ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

**బాను ముస్తాక్ కన్నడ భాషలో...!**

అంతర్జాతీయ బుకర్ బహుమతిని గెలుచుకున్న మొదటి కన్నడ రచయిత్రి గాను, రెండవ భారతీయ రచయిత్రి గాను నవ చరిత్రను సృష్టించారు అని సగర్వంగా చెప్పవచ్చు. దక్షిణాది భాషలో బుకర్ బహుమతి లభించడం ఇదే తొలిసారి కావడం మరియు భారతీయ సాహిత్యానికి రెండోసారి కావడం గమనార్హం. 2022 లో గీతాంజలి శ్రీ రాసిన హిందీ నవల 'రేత్ కి సమాధి' ఆంగ్లంలో 'టూంబ్ ఆఫ్ సాండ్' గాను అనువదించబడి అంతర్జాతీయ బుకర్ బహుమతిని పొందడం గమనార్హం. ఆ రకంగా వారిరువురూ అంతర్జాతీయ స్థాయి బుకర్ బహుమతులు సాధించడం తద్వారా ఆయా భాషలకు సైతం విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించి పెట్టారు అని నిస్సందేహంగా చెప్పవచ్చు

**సాధారణంగా దీర్ఘ రచనలకు...!**

దక్కే ఈ అంతర్జాతీయ బుకర్ బహుమతిని కథల సంపుటికి తొలిసారిగా ఇవ్వడాన్ని సైతం ప్రత్యేకంగా గమనించవచ్చు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కన్నడ మూల భాష అనువాదకురాలు దీపా భస్తీ అనువాదం చేసినందుకు గాను అంతర్జాతీయ బుకర్ బహుమతిని గెలుచుకున్న 'తొలి భారతీయ అనువాదకురాలు' గాను సరికొత్త చరిత్రని సృష్టించడం నిజంగా గర్వకారణంగా నిలిచింది. 'నా అందమైన భాషకు ఇది ఎంత అందమైన విజయం' అని అనువాదకురాలు దీపా భస్తీ పేర్కొనడం గమనార్హం. గతంలో ఆమె చేసిన అనేక అనువాదాలకు గాను 'పెన్ ట్రాన్స్‌లేట్స్ అవార్డులు' సైతం వరించడం నిజంగా గర్వించదగ్గ విషయంగా చెప్పవచ్చు.

**బాను ముస్తాక్ సామాజిక న్యాయం కోసం...!**

ఉద్యమించారు. మొదటగా దళిత హక్కుల ఉద్యమ పరిచయంతో మొదలైన ఆమె పోరాట జీవితం అనేక పోరాటాలకు బాసటగా నిలవడం గమనార్హం. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన బాలికలు, యువతుల దైనందిన జీవితాలను బాను ముస్తాక్ తనదైన కోణంలో పరిచయం చేశారు. 1990 నుంచి 2023 మధ్యకాలం వరకు మహిళా సమస్యల నేపథ్యంగా రాయబడిన ఈ 'హార్ట్ లాంప్' సంపుటి 12 చిన్న కథల సంపుటి. పితృస్వామిక వ్యవస్థలో బందీలుగా నలిగిపోతున్న మహిళల జీవితాలు,



పునరుత్పత్తి హక్కులు, విశ్వాసం, కులం, అధికారం మరియు అణచివేత మొదలైన విషయాల గురించి ఈ 'హార్ట్ లాంప్' సంపుటిలో ప్రస్తావించబడ్డాయి. నిజ జీవిత సంఘర్షణలకు అద్దం పట్టే విధంగా ఆయా కథలను రచయిత్రి అక్షరీకరించడం అనన్య సామాన్యం. అసమాన సామాజిక వ్యవస్థలో మహిళల హక్కుల కోసం అంతిమంగా మహిళా అభ్యున్నతి కోసం రచయిత్రి పడిన తపనని ఈ 'హార్ట్ లాంప్' సంపుటి వెల్లడించింది అని చెప్పవచ్చు.

**బాను ముస్తాక్ కథలు..?**

మీపితృస్వామ్యానికి వ్యతిరేకంగా మహిళలు పోరాడే పోరాటాన్ని ప్రతిబింబిస్తాయి. ఆమె పితృస్వామ్యాన్ని నిర్మొహమాటంగా ప్రశ్నించారు. 'ఏ కథ కూడా చిన్నది కాదు అనే నమ్మకం నుండి ఈ పుస్తకం రూపుదిద్దుకుంది. మానవ అనుభవాల వస్త్రంలో ప్రతి దారం మొత్తం బరువును కలిగి ఉంటుంది. ఒక వ్యక్తిగా కాదు, చాలా మంది ఇతరులతో కలిసి కోరస్‌లో లేవనెత్తిన గొంతుగా భావిస్తే అంతర్జాతీయ బుకర్ బహుమతిని భిన్నత్వానికి లభించిన విజయంగాను, గొప్ప గౌరవం గాను భావిస్తాను' అని బాను ముస్తాక్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.

**బాను ముస్తాక్ 1970..!**

దశకం నుండి రచనా జీవితాన్ని ప్రారంభించి ఆరు కథా సంపుటాలు, ఒక కవితా సంపుటి, ఒక నవల మరియు ఒక వ్యాస సంపుటి మొదలైనవి రచించారు. ఆమె రచనలు తమిళం, మలయాళం, పంజాబీ, ఉర్దూ మరియు ఆంగ్ల భాషలలోకి అనువాదం అయ్యాయి. 'నా కథలన్నీ మహిళల గురించే. సమాజం, రాజకీయాలు, మతం మహిళల నుంచి ప్రశ్నించటానికి అవకాశం లేని రీతిలో విధేయతను కోరటం, ఈ క్రమంలో అమానుషమైన క్రూరత్వానికి వారిని బలి చేయటం, దాదాపుగా బానిసలుగా చూడటం వంటి విషయాలన్నీ నా కథల్లో వస్తువులుగా ఉన్నాయి. నా జీవిత అనుభవాలు, రోజువారీ పత్రికల్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు సంబంధించిన వార్తలే నాకు ప్రేరణ. తరచుగా మనల్ని విభజించడానికి ప్రయత్నించే ప్రపంచంలోని ఈ సంక్లిష్ట పరిస్థితులలో మనం ఒకరి మనస్సులలో ఒకరుగా జీవించగలిగే పవిత్ర ప్రదేశాలలో సాహిత్యం ఒకటిగా కొన్ని పేజీలు మాత్రమే మిగిలిపోయింది. నిస్సహాయత, బాధ, అణచివేతలే నాలో భావోద్వేగంతో ఉన్న రచయితను తట్టి లేపాయి' అని బాను ముస్తాక్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు, దాన చింతామణి అత్తిమబ్బే అవార్డుతో సహా పలు అవార్డులు ఆమెని వరించాయి. అంతిమంగా కన్నడ మూల రచన అనువాదమైన 'హార్ట్ లాంప్' కథా సంకలనానికి బుకర్ బహుమతి లభించడం తద్వారా బాను ముస్తాక్ 'కన్నడ సాహిత్య కలికితురాయి'గా నిలిచారు అని సగర్వంగా చెప్పవచ్చు.



## ఆరక్షత్రియ విద్యార్థులకు సన్మానం

**రామారెడ్డి మే 22 (ప్రజా జ్యోతి)** ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఆరక్షత్రియ విద్యార్థులను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీ ఆర్వైచ్ క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. స్థానిక కృష్ణ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొని. విద్యార్థులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకుసూచించారు. కార్యక్రమంలో. సంఘం ప్రెసిడెంట్ కిషన్ రావు, ప్రతినిధులు శివాజీ రావు, శ్యామ్ రావు హరికిషన్ రావ్, రాజేశ్వరరావు, గంగాధర్ రావు, రామ్ చందర్రావు, మోహన్ రావు,దత్తాద్రి, శ్రీధర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా తుక్కోజివాడి గ్రామంలో ఎల్లమ్మ పండుగ

**సదాశివ నగర్ (ప్రజా జ్యోతి) మే 22** సదాశివ నగర్ మండలంలోని తుక్కోజివాడి గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ పండుగ. గ్రామస్తుల గ్రామస్తులందరూ కలిసి ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో చిన్న పెద్దా అని తేడా లేకుండా గ్రామ సమీపంలో ఉన్న ఎల్లమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమం మరియు గ్రామస్తులు ప్రతి ఒక్కరు ఇంటికొక బోనం తీయడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు అమ్మవారికి బోనాలు తీశారు గ్రామంలో ప్రతి ఇంటి నుంచి సుమారు 300 బోనాలు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డబ్బు చప్పుల పోతరాజుల ఆటపాటలతో గ్రామస్తులు గ్రామ సమీపంలో ఉన్న ఎల్లమ్మ గుడి వద్దకు తీసుకువెళ్లి బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో మహిళలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.